పురపాలక సంఘ కార్యాలయము,
చిలకలూరిపేట.

ఆర్.ఓ.సి. నెం.561396/2021/ఎఫ్1,

తేది:22.03.2021

## శానిటరీ మరియు నోఅబ్జక్షన్‌సర్టిఫికెట్

విషయము:- ప్రజారోగ్యశాఖ - చిలకలూరిపేట పురపాలక సంఘం - శ్రీ **సాదినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్**, యన్.ఆర్.టి సెంటర్, చిలకలూరిపేట వారికి శానిటరీ సర్టిఫికెట్ జారీ చేయుట - గురించి.

సూచిక:1) ది.18.03.2021 తేది గల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ **సాదినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్**, యన్.ఆర్.టి సెంటర్, చిలకలూరిపేట వారి అర్జీ.

2) ది.20.03.2021 తేది గల 1వ డివిజను శానిటరీ ఇన్స్పెక్టరు వారి రిమార్కులు.

* * * * *

సూచిక (1) నందు లేఖలో శ్రీ **సాదినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్**, యన్.ఆర్.టి సెంటర్, చిలకలూరిపేట వారు శానిటరీ సర్టిఫికెట్ యిప్పించవలసినదిగా కోరియున్నారు.

అందుపై సూచిక (2) నందు గల 1వ డివిజను శానిటరీ ఇన్స్పెక్టరు వారి రిమార్కులలో శ్రీ **సాదినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్**, యన్.ఆర్.టి సెంటర్, వారి స్కూల్ ప్రాంగణము పరిశీలించటమైనదనియు, సదరు స్కూల్ లోని తరగతి గదులకు గాలి, వెలుతురు వచ్చే విధముగా ఏర్పాటు చేసినారనియు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసినారనియు, విద్యార్థిని, విద్యార్థులకు వేరు వేరుగా టాయిలెట్స్ ఏర్పాటు చేసినారనియు, ప్రజారోగ్య రీత్యా ఎట్టి అభ్యంతరము లేదని తెలిపినారు. సదరు శానిటరీ ఇన్స్పెక్టరు వారి రిమార్కుల మేరకు శ్రీ **సాదినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్** వారికి ఈ క్రింద తెలిపిన షరతులతో కూడి శానిటరీ సర్టిఫికెట్ మంజూరు చేయుడమైనది.

1) ప్రతి దినము ఉదయమునే స్కూల్ చుట్టూ పరిశుభ్రముగా ఊడ్పించి చెత్తపోగులు తీయించి శుభ్రపరచుకొనవలెను.
2) రక్షిత త్రాగు నీటిని ఏర్పాటుచేసి, వృధాగా పోనియ్యకుండా పరిశుభ్రముగా మూతలు పెట్టి ఉంచవలెను.
3) లెట్రిన్, బాత్ రూమ్స్ పరిశుభ్రముగా ఫినాయిల్‌తో, బ్లీచింగ్ చల్లి శుభ్రముగా ఉంచవలెను.
4) కుక్కలు, పందులు మొదలగు జంతువులు లోనికి రాకుండా గేటు అమర్చవలెను.
5) ప్రతి 6 నెలలకు గోడలకు సున్నం చల్లించి శుభ్రముగా ఉంచవలెను
6) విద్యార్థిని విద్యార్థులకు ప్రతి 6 నెలలకు వైద్యపరిక్ష నిర్వహించవలెను.

7) ప్రతి క్లాసు రూములో ఫస్ట్ ఎయిడ్ బాక్సును ఉంచవలెను.

8) ప్రతి క్లాసు రూములో ఆరోగ్య సూత్రములు మరియు వాటి ప్రమాదము గూర్చి బోర్డులు వుంచవలెను.

9) ప్రతి విద్యార్థికి పరిసరాల పరిశుభ్రత గూర్చి తెలియజేయుటకు ఒక పిరియడ్ ప్రతి క్లాసు రూములో భోదించుటకు చూడవలెను.

10) పై సంబంధిత అమలు పరచు రిజిష్టర్లు నిర్వహిస్తూ శానిటరీ ఇన్స్పెక్టరు వారు కాని, పురపాలక సంఘు అధికారి కాని తనిఖీకి వచ్చినపుడు సదరు రిజిష్టర్లు చూపించవలెను.

11) విద్యార్థిని, విద్యార్థులకు, టీచింగ్ సిబ్బందికి వేరు వేరుగా లెట్రిన్స్, యూరినల్స్ ఏర్పాటు చేయువలెను. ప్రస్తుతమున్న లెట్రిన్స్ నందు విధిగా ఫినాయిల్ చల్లించి, నాప్తలిన్ గోలీలు వేయువలెను.

12) ఫైర్ డిపార్టుమెంట్ వారి నుండి నో అబ్జక్షన్ సర్టిఫికేట్ పొందవలెను.

13) చుట్టుప్రక్కల నివాశితులకు ఎటువంటి అసౌకర్యము కల్పించకుండా యుండవలెను. అట్లు కల్పించిన యెడల ఎటువంటి నోటీసు లేకుండగా చర్యలు చేపట్టబడును.

14) 1982 ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారము మీరు, షరతులు పాటించని యెడల, ఎలాంటి నోటిసు లేకుండా , మీ యెక్క శానిటరి సర్టిఫికేట్ ను రద్దు చేయబడును.

పై సూత్రములు అన్ని పాటించునట్లు తగు జాగ్రత్తలు తీసుకొనవలెను. వీటిలో ఏ విధమైన సూచనలు పాటించకుండా ఉన్న యెడల, మీకు జారీ చేసిన సర్టిఫికెట్ రద్దు పర్చుటకు పురపాలక సంఘం వారికి అధికారము కలదని, **శ్రీ సాదినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్**, యన్.ఆర్.టి సెంటర్, చిలకలూరిపేట వారికి తెలియజేయడమైనది.

D. Ravindra 24/3/07

కమీషనరు,

చిలకలూరిపేట పురపాలక సంఘం.

టు:

సెక్రటరీ అండ్ కరస్పాండెంట్,
**శ్రీసాదినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్**
యన్.ఆర్.టి సెంటర్,
చిలకలూరిపేట.

నకలు:- 1వ డివిజను శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి.